ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి

■ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మీర్‌పేటలో అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జనవరి7: ఆర్య వైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్‌లో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం నాయకులు ఎమ్మెల్యే సబితా రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్య వైశ్య సంఘాల నాయకులు కన్యకాపరమేశ్వరి దేవాలయం కోసం స్థలం కావాలని అడుగగానే ఇచ్చారని గుర్తుచేశారు. విద్యాలయాలం ఏర్పాటు కోసం స్థలం కేటాయించడానికి చొరవ తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్ధాల లావణ్య బీరప్ప, మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ గుప్త, ఆర్యవైశ్య సంఘం నాయకులు అమరవాది లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య గుప్త వెంకటేశం గుప్త, తెరటి పల్లి శ్రీనివాస్ గుప్త, రమాదేవి, ప్రేమ్ కుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేటలో అయ్యప్ప పడిపూజ...

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విశాల్ మార్టు దగ్గర ఏర్పాటు చేసిన అయ్యప్ప మహాపడి పూజకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం తుక్కుగూడలోని మంఖాల్ రోడ్డులో బచ్చపన్ స్కూల్ దగ్గర కేఎస్‌బీ మల్టీ స్పెషాలిటీ దవాఖానను ఆమె ప్రారంభించారు.

అప్జల్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్ దొరిశెట్టి

దరఖాస్తుల నమోదు పరిశీలన

చాదర్‌ఘాట్, జనవరి 7: ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వం స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును అధికారులు చేపట్టారు. సర్కిళ్ల వారీగా డేటా ఎంట్రీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆపరేటర్‌ల ద్వారా ఆన్‌లైన్ చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. మలక్‌పేట జీహెచ్‌ఎంసీ సర్కిల్ పరిధిలోని సైదాబాద్, అక్బర్‌బాగ్, ముసారాంబాగ్, పాతమలక్‌పేట, ఆజంపురా, చావునీ, డబీర్‌పురా వార్డులకు సంబంధించిన దరఖాస్తులను డేటా నమోదుకు అప్జల్‌నగర్ కమ్యూనిటీ హాల్, సర్కిల్ కార్యాలయంలో ఆపరేటర్‌ల ద్వారా ఆన్‌లైన్ ప్రక్రియను చేపడుతున్నారు. ఆదివారం అప్జల్‌నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లోని డేటా ఎంట్రీ కేంద్రాన్ని కలెక్టర్ అనుదీప్ దొరిశెట్టి, ప్రజాపాలన సర్కిల్ స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, సర్కిల్ డీసీ జయంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టడంలో ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి చేయాలని సూచించారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డుల నంబర్‌ను తప్పకుండా నమోదు అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులోని ప్రతి కాలమ్‌ను నిశితంగా పరిశీలించి ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ చక్రపాణి

టీచర్లు జ్ఞానానికి ప్రతినిధులుగా ఉండాలి

చిక్కడపల్లి, జనవరి 7: ఉపాధ్యాయులు జ్ఞానానికి ప్రతినిధులుగా ఉండాలని టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ధర్మ టీచర్స్ యూనియన్(డీటీయూ) ప్రతినిధి ఆశన్న అధ్యక్షతన ఆవిర్భావ సభను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్లు తిరుమలి, మురళీమనోహర్, డాక్టర్ విశారదమహారాజ్, రామయ్యయాదవ్, ధర్మ ప్రతినిధులు సౌద అరుణ, లింగయ్యయాదవ్, దామెర ఉపేందర్, నాగరాణి, ఎన్. రమేశ్, పి.అశోక్ పాల్గొన్నారు.

చేవెళ్లకు తరలిన బీఆర్ఎస్ నేతలు

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 07: చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలకు రాజేంద్రనగ్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నేతలు శాస్త్రిపురం, సులేమాన్‌నగర్ ఎండీ ముఖ్రమ్ ఖాన్, షేక్ నయ్యూమ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు వెళ్లి ఆదివారం ఉచిత వైద్య సేవలో పాల్గొన్నారు. సీనియర్ నాయకులు అహ్మద్ పటేల్, జాకీర్‌బాయ్, సురేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

హయత్‌నగర్‌లో ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

ఇంటింటికీ రాములోరి అక్షింతలు పంపిణీ

హయత్‌నగర్, జనవరి 7: హయత్‌నగర్ డివిజన్‌లోని వసంత్‌నగర్, సీతారాంపురం కాలనీల్లో శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో గడప గడపకు శ్రీరామ జన్మభూమి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి విచ్చేసి స్వామివారి అక్షింతలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో పవిత్రమైన అక్షింతల వితరణ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ చేరే విధంగా ప్రణాళిక చేపట్టారని తెలిపారు. ఇంటింటికీ స్వామివారి అక్షింతలు చేరే విధంగా భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామస్మరణలతో భజన చేస్తూ భక్తి పాటలు పాడుతూ అక్షింతలు వితరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎల్లయ్య, సభ్యులు శివకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, అశోక్, చంద్రశేఖర్, పెంటయ్య, నవీన్, సీతారంపురం కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు పూలయ్య యాదవ్, బాలరాజ్, బుచ్చిరెడ్డి, సోమిరెడ్డి, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

చంపాపేట, జనవరి7: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమే పీఆర్‌టీయూ లక్ష్యమని తెలంగాణ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ అధ్యక్షతన చేపట్టిన పీఆర్‌టీయూ రంగారెడ్డి జిల్లా శాఖ, నూతన సంవత్సరం 2024 డైరీ, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు పింగలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీలు మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, పత్రిక సంపాదకుడు ఇన్నారెడ్డి పాల్గొని 27 మండలాల శాఖలు ముద్రించిన క్యాలెండర్లకు ఆలయంలో పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. అనంతరం శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన ప్రభుత్వానికి సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడు నారాయణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ గుప్తా, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, చిత్తలేరి ప్రసాద్, పలు మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ పావని తదితరులు

చిక్కడపల్లి, జనవరి 7: పద్మశాలి ప్రజా సంఘం ముషీరాబాద్ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివా రం అశోక్‌నగర్ చౌరస్తాలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుర్రం చంద్రకళ శంకర్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తలకొక్కుల సంజీవ్ కుమార్, సంఘం ప్రధాన కార్యదర్శి బింగి నవీన్‌కుమార్, బీజేవైఎం నగర మాజీ నాయకుడు వినయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు గుర్రం శంకర్ చేనేత వర్గాల చైతన్యవేదిక అధ్యక్షుడు చిక్కా దేవదాస్, నాయకులు శ్రీనివాస్, నవీన్, వంశీ, ప్రశాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయనగర్ కాలనీలో అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మన్సూరాబాద్, జనవరి 7: నాగోల్ డివిజన్ పరిధి నాగోల్ గ్రామం ఆధ్వర్యంలో అరుణోదయనగర్ కాలనీలో నిర్వహించిన శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమానికి కార్పొరేటర్ చింతల అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆధ్మాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని యవత అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వస్పరి మల్లేశ్, డప్పు రాజు, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్, మురళీక్రిష్ణ, కుమార్‌గౌడ్, జయప్రసాద్, ఆకుల నవీన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



సరూర్‌నగర్‌లో శ్రీ రాములోరి అక్షింతలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్

ఆర్కేపురం, జనవరి 7 : సరూర్‌నగర్ డివిజన్‌లో ఇంటింటికీ శ్రీ రాములోరి అక్షింతలు అందిస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ తెలిపారు. అయోధ్య శ్రీరామ మందిరం నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలు సరూర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

మహేశ్వరంలోని మాక్స్ ప్రాజెక్టులో రాముడి అక్షింతలను గాన కోకిల ఎస్‌పీ జానకి కి అందజేస్తున్న నాయకులు

మ్యాక్ ప్రాజెక్టులో... మహేశ్వరం, జనవరి 7: మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరులోని మాక్స్ ప్రాజెక్టులో శ్రీ రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. మాక్స్ ప్రాజెక్టులో నివాసం ఉంటున్న గాన కోకిల ఎస్‌పీ జానకి నివాసంలో అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్య, ఎంపీటీసీ మద్ది రాంరెడ్డి, ఉప సర్పంచ్ కటికల శ్రీహరి ముదిరాజ్ మ్యాక్ క్లబ్ సభ్యులు గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, చెల్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, విజయ్‌కుమార్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, జనవరి 7 : ఆలిండియా రేడియో, లెక్చరర్స్ కాలనీ పరిధిలో సోమవారం విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. ఆల్ ఇండియా రేడియో, లెక్చరర్స్ కాలనీ, వినాయకనగర్, ఓల్డ్ హయత్‌నగర్, ఎల్ఐసీ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత ఉండదని తెలిపారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం

సైదాబాద్, జనవరి 7 : సైదాబాద్‌లోని కరుణ శ్రీ సేవా సమితి ,కారుణ్య సింధు ఆశ్రమం వారు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా శ్రీరామం భరతూర్ ఆపరేషన్ మోడక్ ఎనాలిస్టిక్ , ధర్మజాగరణ ప్రముఖ్ అతిథిగా తోట భాను ప్రసాద్, సహ కార్యదర్శి కార్తీక్ , అధ్యక్షుడు ఆచార్య వెంకటేశ్వర సత్యమూర్తి, కోశాధికారిగా సత్యనారాయణ పాల్గొని మార్గదర్శనం చేశారు. అనంతరం రెండో బ్యాచ్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

బీసీ ఏలో చేర్చే వరకు ఉద్యమిస్తాం..

మణికొండ, జనవరి 7: ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమాజంలో అన్ని రంగాల్లో వెనకబాటుకులోనైనా సగర కులాన్ని బీసీ ఏలో చేర్చే వరకు రాష్ట్ర వ్యాప్తంగా సగర జాతి ఉద్యమిస్తుందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మణికొండ సగర సంఘం 2024 నూతన సంతవ్సర కాలెండర్ ఆవిష్కరణ, సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సంఘం అధ్యక్షుడు దేవేందర్ సగర అధ్యక్షతన నిర్వహించిన సభలో శేఖర్ సగర మాట్లాడుతూ బీసీ డీలో ఉండటంతో రిజర్వేషన్లు లేక సగరులు విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు నర్సింహ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామచంద్రయ్యసగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షుడు సీతారాం సగర, సంఘం గౌరవ అధ్యక్షుడు మహాదేవ సగర, వెంకటేశ్వర్లు సగర, సలహాదారులు,మహిళా సంఘం అధ్యక్షురాలు రోజా సగర, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు భేష్

కందుకూరు,జనవరి 7: పేద ప్రజల సంక్షేమానికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు భేష్ అని ఎంపీపీ మంద జ్యోతి పాండు తెలిపారు. కందుకూరు,ఆమనగల్లు లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు విద్య, వైద్య కార్యక్రమాలకు ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ గంగాపురం చెన్నకిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా మీల్స్ వీల్స్ అనే కార్యక్రమాన్ని చేపట్టి ఉచిత అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చార్టర్ అధ్యక్షుడు డాక్టరు మహేంద్రకుమార్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్త, మాజీ అధ్యక్షుడు తాళ్ల అంజయ్య, ఆమనగల్ సభ్యులు రాజేందర్, బిచ్చా నాయక్, వెంకటేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి పాండు

దాసర్లపల్లిలో సర్పంచ్ బాలమణి అశోక్‌కు అక్షింతలను అందజేస్తున్న నాయకులు

ఇంటింటికీ అక్షింతలు

కందుకూరు. జనవరి 7 : శ్రీరామ భూమి తీర్థ క్షేత్ర ట్రస్టు విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో అయోధ్య రాముడి అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామంలో చండీ ఉపసాకులు రేవెల్లే రాజు శర్మ ఆధ్వర్యంలో యువకులు శోభాయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా రాజుశర్మ మాట్లాడుతూ కార్యక్రమంలో సర్పంచ్ పొలెమోని బాలమణి అశోక్, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలన

పనులు పరిశీలిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జనవరి7: రాంనగర్ డివిజన్ దయార్ మార్కెట్‌లో ఆదివారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ వీడీసీ రోడ్డు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు నిర్ణత సమయంలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, శంకర్ ముదిరాజ్, ముదిగొండ మురళి, ఇంద్రసేనారెడ్డి, ఖాశీయాదవ్, అరుణ్ పాల్గొన్నారు.

యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలి

కందుకూరు, జనవరి 7 : యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి సూచించారు. నవతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మనీ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్ 4వ సీజన్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు అర్జున అవార్డు గ్రహీత వెదిరె రవికాంత్‌రెడ్డి రూ.25వేలు, శివలింగ చారి రూ. 12500వేలను అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఉడుతల శివకుమార్, మాజీ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, ఎండీ అజీజ్, సౌడపు వెంకటేశ్‌గౌడ్, బొక్క దీక్షిత్‌రెడ్డి, రఘుబాబు, తల్లోజు వినోద్‌చారి, కాసోజు ప్రశాంత్‌చారి, మహేందర్‌రెడ్డి, సాయికుమార్, వంశీధర్‌రెడ్డి, మహేందర్, చోటు, శేఖర్,దిలీప్, నవీన్, వినయ్, నరేందర్, సూరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

డీఆర్‌డీఎల్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

డీఆర్‌డీఎల్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా రామ్‌ప్రసాద్‌రావు

హయత్‌నగర్, జనవరి 7 : హస్తినాపురం డివిజన్ పరిధిలోని డీఆర్‌డీఎల్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా రామ్‌ప్రసాద్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కమిటీ కార్యదర్శిగా కరుణాకర్‌రెడ్డి, కోశాధికారిగా యాదవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.వి.సాయికుమార్, జాయింట్ సెక్రటరీగా రమేశ్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా సోమశేఖర్, డాక్టర్ దశరామ్, రాజుగుప్త, వెంకటేశ్ గుప్త తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

తుమ్మలూరులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మహేశ్వరం, జనవరి 7: యువకులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తుమ్మలూరులో టీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడలతో యువకులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. తెలంగాణలో క్రీడలకు మంచి గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కటికల శ్రీహరి ముదిరాజ్ వార్డు సభ్యులు శ్రీధర్‌రెడ్డి, చంద్రయ్య, తులసిరెడ్డి యువకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్దికరుణాకర్‌రెడ్డి

మండెపల్లి గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గం

అంబర్‌పేట, జనవరి 7: మండెపల్లి గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గోల్నాకలోని సంఘం కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో సంఘం సభ్యులు కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. గౌరవ చైర్మన్‌గా మాల్ కాశీ రాం, అధ్యక్షుడిగా సందిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మాల్ యాదగిరి, కోశాధికారిగా మాల్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సిం గీతం శివరాజ్, మాల్ రవీందర్, బిజ్జి చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శులుగటా సింగీతం మురళీకృష్ణ, సందిరి అనిల్‌కుమార్, సంగీతం సాయిప్రసాద్, మాల్ శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా సింగీతం నర్సింగ్‌రావు, సింగీతం రాంప్రసాద్, సింగీతం సునీల్, మాల్ మల్లేశ్, మాల్ శ్రీనివాస్, సింగీతం శ్రీకాంత్, ఇంక కార్యవర్గ సభ్యులు, సలహాదారులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు.